అడ్మిషన్లు జరుగుచున్నవి
రవాణా సదుపాయం కలదు
శ్రీ శ్రద్ధ ప్లే స్కూల్
Right Place for Right Education
డాక్టర్ దండి సూర్యనారాయణ ఎడ్యుకేషనల్ సొసైటీ వారి
శ్రీ శ్రద్ధ ప్లేస్కూల్
(LKG to 5th Class) A/C
కామేశ్వరి కళ్యాణమండపం దగ్గర, నందల జంక్షన్, నక్కవీధి, కలెక్టర్ బంగ్లా రోడ్డు, శ్రీకాకుళం, 99893 03703

TET - సైకాలజీ, తెలుగు ఇంగ్లీష్
DSC - SGT, SA - సోషల్, తెలుగు, బయాలజీ
సోషల్ మెథడ్స్- ఉపేంద్రనాయుడు సార్ - జూలై 7th
సైకాలజీ, ట్రైమెథడ్స్, PIE- సైదులు సార్ - జూలై 12,13,14
రైల్వే(RRB)/SSC/కానిస్టేబుల్స్/SI/BANK RPF AP
స్పెషల్ బ్యాచ్: అర్థమెటిక్, రీజనింగ్, ప్యూర్ మేథ్స్ 'చలం' రవి, M.వేణుగోపాల్, మల్లిక్, Ch.శంకర్, కృష్ణమూర్తి, Sirs చే
9AM - 7PM సెమినార్, 10 రోజులు ఫ్రీ డెమో క్లాసులు
SOLVE ACADEMY
పౌర గ్రంథాలయం, వైజాగ్-16 | RTC కాంప్లెక్స్, శ్రీకాకుళం
7569089825, 8688172010

సంచలన సాయంకాల పత్రిక
# సత్యం
గురువారం 8-8-2024
సంపుటి: 20 సంచిక: 116
పేజీలు: 4 వెల: రూ.1

KILLER
END OF SEASON SALE
FLAT 50% OFF
ON PURCHASE OF 2
BUY 1 GET 30%
*ON SELECTED MERCHANDISE *T&C APPLY
PALAKONDA ROAD, SRIKAKULAM

## పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)

రోజురోజుకు అసంఖ్యాకంగా పెరిగిపోతున్న వాహనాలు, ఆటోలు అధికం కావడం, వ్యాపార సముదాయాలకు పార్కింగ్ ప్రదేశం లేకపోవడంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్య పెరిగిపోయింది. దీనిని అధిగమించడానికి ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి పట్టణంలో ప్రత్యామ్నాయ మార్గాలపై ట్రాఫిక్ విభాగంతో సమీక్షించారు. ▶▶ఆమదాలవలస-ఆదివారంపేట మీదుగా పట్టణంలోకి వచ్చే ఆటోలు బలగ రిమ్స్ హాస్పిటల్ జంక్షన్ వద్ద కుడివైపు టర్న్ తీసుకొని రిమ్స్ హాస్పిటల్-శాంతినగర్ కాలనీ-ఆర్ట్స్ కాలేజీ మీదుగా అంబేద్కర్ జంక్షన్ వద్దకు చేరుకోవాలి. ▶▶ఆటోలను ఆర్టీసీ కాంప్లెక్స్ వైపు నియంత్రించడం వల్ల నిత్యం రద్దీగా ఉండే జడ్జి బంగ్లా, ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదుట ట్రాఫిక్‌ను తగ్గించగలుగుతామని, ప్రమాదాలు నియంత్రించగలుగుతామని తెలిపారు. ▶▶శ్రీకాకుళం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు బలగ - ఆదివారంపేట మీదుగా కొత్తరోడ్ వద్దకు చేరుకొని విశాఖపట్నం వైపు వెళ్లాలని, ఆర్టీసీ కాంప్లెక్స్ వైపు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు నియంత్రించడం వల్ల సాయంత్రం రద్దీ సమయంలో ఆర్టీసీ కాంప్లెక్స్, డే & నైట్ జంక్షన్, సింధూర జంక్షన్ వద్ద ట్రాఫిక్‌ను తగ్గించగలుగుతామని తెలిపారు. ▶▶సింహద్వారం - కిమ్స్ హాస్పిటల్ మీదుగా పట్టణంలోకి వచ్చే వాహనాలలో ఆర్ట్స్ కాలేజీ వైపు వెళ్లదలిచినవారు సింధూర హాస్పిటల్ జంక్షన్ వద్ద ఎడమ వైపు టర్న్ తీసుకొని సింధూర హాస్పిటల్ ఎ-1 హోటల్ జంక్షన్ మీదుగా ఆర్ట్స్ కాలేజీ రోడ్డుకు చేరుకోవాలని, ఎ-1 హోటల్ జంక్షన్ మీదుగా కొత్త బ్రిడ్జి వైపు గల సింధూర హాస్పిటల్ రోడ్డును వన్‌వే రోడ్‌గా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. ఈ నెల 10 నుంచి ట్రాఫిక్ మళ్లింపు అమలులోకి వస్తుందని, ప్రజలు సహకరించాలని, ఆంక్షలు పాటించనివారికి మోటార్ వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఇప్పట్లో కార్పొరేషన్ ఎన్నికలు లేనట్లే!



- ✔ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు మరో రెండేళ్ల సమయం
- ✔ అప్పుడే.. మిగతావాటితోపాటే నిర్వహణకు సర్కారు మొగ్గు
- ✔ కోర్టు కేసులు, చట్ట సవరణ వంటి అడ్డంకులే దీనికి కారణం
- ✔ మరికొన్ని చోట్ల ఇటువంటి వివాదాలు ఉండటం మరో అడ్డంకి
- ✔ వీటన్నింటినీ పరిష్కరించిన తర్వాతే ఒకేసారి ఎన్నికలకు

అమ్మ వర్గం, అన్న వర్గం అనే కొట్లాట అక్కర్లేదు. వైకాపా నుంచి తెలుగుదేశంలోకి వచ్చి ప్రాధాన్యత కోల్పోయామని బాధపడక్కర్లేదు. ఎందుకంటే.. ఇప్పటికిప్పుడు కార్పొరేషన్ పాలకవర్గ ఎన్నికలు జరిగే పరిస్థితి లేదు. పద్నాలుగేళ్లుగా పాలకవర్గం లేకుండా నడుస్తున్న శ్రీకాకుళం కార్పొరేషన్‌కు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలు నిర్వహిస్తామని సార్వత్రిక ఎన్నికల ముందు ఆ పార్టీ నేతలు హామీ ఇచ్చారు. అయితే వారు హామీ ఇచ్చినట్లు ఇప్పటికిప్పు ప్రత్యేకంగా శ్రీకాకుళం కార్పొరేషన్‌కు ఎన్నికలు నిర్వహిస్తారన్న వాతావరణం కనిపించడంలేదు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్, ఇతర స్థానిక సంస్థల ప్రస్తుత పాలకవర్గాల గడువు మరో రెండేళ్లే ఉంది. అప్పుడు వాటితోపాటే శ్రీకాకుళం కార్పొరేషన్‌కు కూడా ఎన్నికలు నిర్వహించాలనే భావనలో ప్రభుత్వం ఉన్నట్టు అమరావతి వర్గాల భోగట్టా.

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

రాష్ట్రంలో 99 శాతం స్థానిక సంస్థలు ప్రస్తుతం వైకాపా చేతిలో ఉన్నాయి. ముందుగా వీటిలో వీలైనన్ని చోట్ల పట్టు సాధించి అవిశ్వాస తీర్మానాలు పెట్టి సిటింగ్ ఎంపీపీలు, జిల్లాపరిషత్ చైర్మన్లను ఇంటికి పంపే పనిలో టీడీపీ ఉంది. అలాగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కూడా చైర్మన్, మేయర్ కుర్చీల్లో టీడీపీ వారిని కూర్చోబెట్టేందుకు వ్యూహాలు పన్నుతోంది. తాజాగా గ్రేటర్ విశాఖ కార్పొరేషన్‌లో జరిగిన స్థాయీ సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులే విజయం సాధించడం ఇందుకు తాజా నిదర్శనం. వాస్తవానికి జీవీఎంసీ అధికార పీఠం వైకాపా చేతిలో ఉంది. కానీ పది స్టాండింగ్ కమిటీలకు ఎన్నికలు జరిగితే అన్నింటిలోనూ టీడీపీ అభ్యర్థులే గెలుపొందారు. ఇటీవలే కొందరు కార్పొరేటర్లు వైకాపాను వీడి కూటమి పార్టీలైన టీడీపీ, జనసేనల్లో చేరగా, మిగిలిన వారు పలువురు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడటం వల్ల స్థాయీసంఘాలన్నీ కూటమి పరమయ్యాయి. ఇప్పుడు విశాఖలోనే స్థానిక సంస్థల కోటా నుంచి ఈ నెలాఖరులో ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. ఇందులో కూడా విజయం సాధించేందుకు టీడీపీ ఇటువంటి వ్యూహాలే రచిస్తోంది. రాష్ట్రంలోని ఇతర స్థానిక సంస్థల విషయంలోనూ దీనికే కూటమి ప్రాధాన్యమిస్తున్నందున ఎన్నికలు జరగని శ్రీకాకుళం వంటి వాటిపై ఇప్పట్లో ఫోకస్ పెట్టే అవకాశం లేదు.

### నాడు తప్పులు.. నేడు తిప్పలు

రెండేళ్లు పూర్తయితే ఎలాగూ అన్ని స్థానిక సంస్థలకూ ఎన్నికలు తప్పవు కాబట్టి అన్నింటితో పాటు శ్రీకాకుళం కార్పొరేషన్‌కు ఎన్నికలు నిర్వహించాలని, ఈలోగా దీనికి సంబంధించి కోర్టులో ఉన్న కేసులను పరిష్కరించడమో లేదా విత్‌డ్రా చేయించడమో చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉంది. 17924/21 నెంబరుతో హైకోర్టులో శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన వ్యాజ్యం నడుస్తోంది. 2011లో శ్రీకాకుళం మున్సిపాలిటీలో ఏడు పంచాయతీలను విలీనం

- మిగతా 4లో

లేడీ రిసెప్షనిస్ట్ కావలెను
కంప్యూటర్ ఆపరేటింగ్ తెలిసివుండి, కనీసం ఇంటర్ విద్యార్హత కలిగిన లేడీ రిసెప్షనిస్టు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
- వివరాలకు సంప్రదించండి -
సాయిప్రియ ట్రావెల్స్,
944 000 1447, 83411 63666

శ్రీ ముత్యాలమ్మ ఆశీస్సులతో...
హోటల్ గజపతి
స్పెషల్ దోశెలు
★ మేగీ దోశె
★ పిజ్జా దోశె
★ పాలక్ దోశె
★ పన్నీరు దోశె
★ మష్రూమ్ దోశె
★ ఘీ కారం దోశె
★ కారంపల్లి దోశె
★ స్వీట్ కార్న్ దోశె
★ చీజ్ ఆన్ పన్నీర్ దోశె
★ మంచూరియన్ దోశె
9581511345
9701711345
ఇప్పడు ప్రశాంతమైన ఎ.సి. వాతావరణంలో మరింత సౌకర్యవంతంగా ఎటువంటి అధనపు చార్జీలు లేకుండా ప్రత్యేకంగా సర్వీసు అందిస్తున్నాం. విచ్చేయండి...

చేయాల్సినవన్నీ చేసింది.. బ్లడ్ కూడా తీసారు.. వాంతులు కూడా చేసుకుంది.. వాటర్‌ని బైటకి పంపించింది.. నిద్రాహారాలు మానింది.. ఇదంతా దేశం మీద ప్రేమతోనే చేసింది.. కానీ ఆమెకి ఏర్పాటు చేసిన సపోర్టింగ్ స్టాఫ్ మాత్రం బ్రిజ్ భూషన్ కోవర్టులు. వారు ఆమెని పక్కదారి పట్టించారు. వీరికి బాగానే ముట్టివుంటాయి.. దేశ రహస్యాలని అమ్మే బ్యాచ్ భారత్‌లో ఎవరో మీకు తెలుసు కదా..! ఏదేమైనా ఆ పతకాలకన్నా అత్యంత విలువైన మా హృదయాలని నీకు అర్పిస్తున్నాం.. మా హృదయాలలో నువ్వే విశ్వవిజేతవు.



# ఈ దేశ ప్రతిష్ఠ కేవలం 100 గ్రాములు



- ▶▶ సెలక్షన్‌కి ముందే బరువు చూసాక పోటీలోకి అనుమతిస్తారు. ఇన్నిసార్లు బరువు చూడరు. అలా పోటీ మధ్యలో బరువు చూసి డిస్క్వాలిఫై చేశారంటే వరల్డ్ రెజ్లర్ ఫెడరేషన్‌ని బ్రిజ్ భూషన్ పాత్ర లేదని మనం నమ్మాల్సిన అవసరం లేదు.
- ▶▶ దేశం ప్రతిష్ట కంటే మనకి మన వ్యక్తిగత రాజకీయాలు, వేధింపులే ముఖ్యం. భారత్ మాతాకీ జై అనే వీళ్లే ఇంతేసి బొట్లు పెట్టి ఇక్కడి ఆడపిల్లల్ని అడుగడుగునా అవమానిస్తూ ఉంటారు.
- ▶▶ క్రీడల వెనక జరిగే చీకటి బాగోతాలని బయట పెట్టినప్పుడే ఆ అమ్మాయి గెలిచింది.
- ▶▶ ఇప్పుడు వంద గ్రాముల బరువు లెక్క చెప్పేవాళ్లు దేశం ప్రతిష్టని వంద గ్రాముల్లోకే కుదించిన నగ్న సత్యాన్ని ఎప్పుడూ తెలుసుకోలేరు.
- ▶▶ యువతమొత్తాన్నీ సినిమా బ్యానర్లకీ పండుగల్లో తాగి డాన్స్ చేయడానికీ, మతసంస్థల క్యాంపులకీ తరలించాక ఇక్కడ పతకాలు తేవడానికి ఎవరూ లేరిక?
- ▶▶ అందరికీ ముందే బరువు గూర్చి చెప్తారు.. కేవలం ఇలాంటి సందర్భంలో మాత్రమే ఒకరోజు తర్వాత చెప్తారు. ఆ 100 గ్రాముల శరీరమే ఆమెకి అడ్డయితే తన వక్షోజాలని కోసేసుకుని అయినా భారత్ తరపున పోరాడే తత్వం ఆమెది.
- ▶▶ ఎన్ని పతకాలు భారత్ సాధించినా.. ఈ కుట్ర వలన వచ్చిన దుఃఖం పోదు. మా హృదయాలు బద్దలైపోయాయ్.
- ▶▶ అమెరికా ఎన్నికలని సైతం ప్రభావితం చేయగల దేశాన్ని ఎదుర్కొని ప్రపంచంతో అయినా పోరాడొచ్చు.. కానీ కుట్రతో పోరాడటం అసంభవం.
- ▶▶ ఏది కోర్టుల ద్వారా ఇంప్లిమెంట్ చేయాలో.. ఎవరిని ఏ రూల్ ద్వారా ఇంటికి పంపించాలో మాకు బాగా తెలుసు.
- ▶▶ ప్రపంచంలో ఎవరికీ లేని రూల్స్ అన్నీ ఇండియాకి మాత్రమే అప్లై అవుతాయ్ ఎందుకో?
- ▶▶ ఆమె ఇప్పటి వరకూ సాధించిన విజయాలు చాలు.. ఇప్పుడు సాధించకపోయినా అమె ఎల్లప్పుడూ మన బంగారమే.
- ▶▶ ఇంకా ఇలాంటివి మొదలెట్టలేదేమిట్రా అనుకున్నా.. రాజు తలచుకుంటే దెబ్బలకి కొదవా?
- ▶▶ ఆమె పతకం సాధించడం ఎవరికి ఎందుకు ఇష్టం ఉండదో దేశం మొత్తానికి తెలుసు. వారికి వారి ఇగోల కంటే దేశం ఎక్కువేమీ కాదు. వీలైతే నిషేధిత డ్రగ్స్ వాడారని కూడా ప్రూవ్ చేయగలదు. ఫోగట్ మరింత ధైర్యంగా ఉండాల్సిన సమయం ఇది.

*వినేశ్ ఫొగట్ విషయంలో ఏం జరిగింది? ఆమె మోసం చేసిందా?*

ఒలింపిక్స్ ఫైనల్ బౌట్‌కి చేరుకున్న మొదటి భారత మహిళా రెజ్లర్‌గా రికార్డు సృష్టించిన వినేశ్ ఫొగట్ సంతోషం 12 గంటల్లో తల్లకిందులయింది. నిర్దేశించిన బరువు కంటే 100 గ్రాములు ఎక్కువగా ఉందన్న కారణంతో వినేశ్ ఫొగట్‌ను డిస్క్వాలిఫై చేయడమే కాకుండా.. 50 కేజీల ఫ్రీ స్టైల్ విభాగంలో ఐవోసీ ఆమెను ఆఖరు స్థానానికి పరిమితం చేసింది. సెమీస్‌లో వినేశ్ చేతిలో ఓడిపోయిన క్యూబా రెజ్లర్ గుజ్‌మాన్ ఫైనల్‌కు క్వాలిఫై అయ్యింది. పతకం గెలుస్తుందని భావించిన వినేశ్.. చివరకు రికార్డులన్నీ కోల్పోయి ఆఖరు స్థానానికి చేరింది. అసలు ఆమె విషయంలో ఒలింపిక్ విలేజ్‌లో ఏం జరిగింది? ఓవర్ వెయిట్‌కు కారణం వినేశ్ ఫొగటా? సపోర్టింగ్ స్టాఫా? అనే చర్చ మొదలైంది. ఆమె అందరినీ మోసం చేసి 50 కేజీల విభాగంలో పోటీకి దిగిందనే వ్యాఖ్యలు కూడా

- మిగతా 3లో





- -పూజా ఖేద్కర్ ఉదంతం తర్వాత తెరపైకి పలు ఆరోపణలు
- -తప్పుడు వైకల్య, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లతో సివిల్స్ ఉద్యోగాలు
- -అనుమానాలు తీర్చలేకపోతున్న ఆరోపణలకు గురైన వారి వివరణలు
- -స్పందించని యూపీఎస్సీ.. మసకబారుతున్న ప్రతిష్ట
- -కేంద్ర ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలన్న డిమాండ్లు


# ఐఏఎస్, ఐపీఎస్‌లకూ.. నకిలీ మకిలి!

దేశంలో అత్యున్నత పౌర సర్వీసుల నిర్వహణపై వివాదాల ముసురుకుని.. వాటిని నిర్వహించే వ్యవస్థలతోపాటు వాటి ద్వారా ఆయా సర్వీసుల్లో చేరిన వారిపైనా అనుమానాల మేఘాలు కమ్ముకుంటున్నాయి. వైద్య ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నీట్ పరీక్షలపై ఎంత వివాదం జరిగిందో కొత్తగా చెప్పనక్కర్లేదు. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లతో కుమ్మక్కై ప్రశ్నపత్రాలు అమ్ముకోవడం వల్ల ఒకే సెంటర్‌లో పరీక్షలు రాసిన వారందరూ అత్యున్నత ర్యాంకులు పొందారన్న వివాదం పెనుదుమారం రేపి.. చివరికి సుప్రీంకోర్టు వరకు వెళ్లింది. అదే సమయంలో పూజా ఖేద్కర్ రూపంలో యూపీఎస్సీ నిర్వహించే దేశంలోని అత్యున్నత పౌర సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్‌లను ఎంపిక చేసే సివిల్స్ పరీక్షలు, ఎంపిక విధానంలోనూ అక్రమాలు జరుగుతున్న విషయంలో వెలుగులోకి వచ్చింది. పూజా ఖేద్కర్ నకిలీ వైకల్య సర్టిఫికెట్‌తో ఐఏఎస్ సాధించిన విషయం తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే సివిల్స్ ర్యాంకులు సాధించి, సర్వీసులో చేరిన పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై కూడా ఇదే తరహా ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వ పరిపాలనను క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన ఈ అత్యున్నత అధికారుల ఎంపిక విషయంలోనే అక్రమాలు చోటుచేసుకుంటే.. ఉన్నతాధికారులకు వారు నిబద్ధతతో, నిజాయితీతో ఎలా పనిచేయగలరన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఐఏఎస్, ఐపీఎస్‌లందరూ అలాంటివారే కాకపోవచ్చు గానీ.. కొందరు మాత్రం నకిలీ సర్టిఫికెట్లతో ఎంపికై మొత్తం వ్యవస్థకే మకిలీ అంటిస్తున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అటువంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న కొందరి గురించే ఈ కథనం.



किसान का बेटा बना आईएएस अधिकारी

(డి.వి.రమణ, సత్యం ప్రత్యేక ప్రతినిధి)





ఐఏఎస్ హోదా పొందిన అనంతరం ప్రొబేషనర్‌గా విధుల్లో చేరిన మహారాష్ట్రకు చెందిన పూజా ఖేద్కర్ అత్యుత్సాహం ఆమె బండారాన్ని బయటపెట్టింది. అత్యున్నత సివిల్ సర్వీసులకు అభ్యర్థుల ఎంపిక తీరును ప్రశ్నించే పరిస్థితి తీసుకొచ్చింది. తన వ్యక్తిగత ఆడి కారుకు రెగ్యులర్ ఐఏఎస్ అధికారులకు కల్పించినట్లే బీకన్(రెడ్ బల్బ్), వీఐపీ నెంబర్ ప్లేట్ వంటి ప్రోటోకాల్ మర్యాదలు కల్పించాలని హడావుడి చేసి వార్తల్లోకి వచ్చిన పూజా చివరికి నకిలీ వైకల్య సర్టిఫికెట్‌తో సివిల్ సర్వీస్‌కు ఎంపికైనట్లు తేలింది. చివరికి కేంద్ర ప్రభుత్వం ఆమె

• ఎడిటోరియల్

# రూల్స్ పేరుతో రివర్స్ పంచ్!


ఆమె కుస్తీ బరిలోనే కాదు.. తమ సంఘంలోనే రాజ్యమేలుతున్న అధర్మం, అరాచకంపైనా తుదికంటా పోరాటం చేసింది. మహిళా రెజ్లర్స్‌కు ఎదురవుతున్న లైంగిక వేధింపులపై తోటి క్రీడాకారిణులతో కలిసి పోరాటం చేసింది. ఎట్టకేలకు విజయం సాధించింది. దాని ఫలితంగానే జాతీయ రెజ్లింగ్ సంఘం అధ్యక్ష ఎన్నికలు జరిగి ఆరోపణలు ఎదుర్కొన్న నేత పదవి నుంచి తప్పుకోకతప్పలేదు. ఈ ఘనవిజయానికి కారకుల్లో ఒకరైన వినేష్ ఫోగాట్ అంతర్జాతీయ వేదికపై మాత్రం రూల్స్ చట్రంలో చిక్కుకుని పరాజయం పాలైంది. ప్యారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం కోసం కళ్లు కాచేలా ఎదురుచూస్తున్న 145 కోట్ల మంది ప్రజల కళ్లలో బంగారు మెరుపులు చూసేందుకు తీవ్రంగా కష్టపడి ఫైనల్‌కు చేరింది. ఆమె జోరు చూసి స్వర్ణం ఖాయమని అందరూ ఆశగా ఎదురుచూస్తున్న తరుణంలో చివరి నిమిషంలో ఊహించని శరాఘాతం. వినేష్‌ను ఏకంగా ఫైనల్ పోటీలోనే పాల్గొనకుండా అనర్హత వేటు వేశారు.. ఒలింపిక్ పోటీల నిర్వాహకులు. ఈ వార్త టీవీల్లోనూ, సోషల్ మీడియాలోనూ చూసి కోట్లాది భారతీయుల హృదయాలు ముక్కలయ్యాయి. ఫైనల్‌లో గెలిస్తే స్వర్ణం.. దురదృష్టవశాత్తు ఓడిపోయినా రజత పతకమైనా తీసుకొస్తుందనుకుంటే.. అసలు పోటీల్లోనే పాల్గొనకుండా చేయడం ఏమిటంటూ దేశమంతా ఒకటే ఆవేదన, అసంతృప్తి, ఆగ్రహం. ఆమె అనర్హతకు కారణం.. శరీర బరువు నిర్ణీత మోతాదు కంటే కేవలం వందంటే వంద గ్రాములు అధికంగా ఉండటమే. కుస్తీ పోటీల నిబంధనల ప్రకారం పోటీలకు ముందు ఆటగాళ్ల శరీర బరువును చూస్తారు. వారు ఏ కేటగిరీలో పాల్గొంటే కచ్చితంగా అంతే శరీర బరువు కలిగి ఉండాలని నిబంధనలు చెబుతున్నాయని ఒలింపిక్ పోటీ నిర్వాహకులు చెబుతున్నారు. ఆ ప్రకారం మహిళల 50 కిలోల విభాగంలో పోటీపడుతూ ఫైనల్‌లోకి దూసుకెళ్లిన మనదేశ రెజ్లర్ వినేష్ ఫోగాట్‌కు పరీక్షలు నిర్వహించినప్పుడు ఆమె నిర్ణీత 50 కేజీల కంటే వంద గ్రాములు ఎక్కువ బరువు ఉన్నట్లు తేలింది. అంతే.. ముందూవెనుకా చూడకుండా ఆమెను ఫైనల్‌లో పాల్గొనకుండా అనర్హత వేటు వేసేశారు. అదేంటి.. ఏపాటి లెక్కలోకి రాని వంద గ్రాముల బరువు అధికంగా ఉన్నంత మాత్రాన తొలగించేస్తారా? అంటూ యావత్ భారత ప్రజానీకం విస్మయానికి, ఆగ్రహానికి గురైంది. భారత ఒలింపిక్ సంఘం ప్రతినిధులు అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం నిర్వాహకులను, అంతర్జాతీయ రెజ్లింగ్ సంఘం ప్రతినిధులను కలిసి ఇదే విషయం ప్రస్తావిస్తే 'ఏం చేస్తాం.. నిబంధనలు ఫాలో అవ్వాలి కదా? ఒక్కరి కోసం రూల్స్ మార్చలేం కదా?' అని తేల్చేశారు. అయితే దీనిపైనా భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. దాంతో తన బరువును నిర్ణీత ప్రమాణాల మేరకు కాపాడుకునేందుకు వినేష్, ఆమె శిక్షకులు, వైద్యులు నిర్విరామంగా చేసిన కఠోర శ్రమ వృథా అయ్యింది. ప్రపంచ నెంబర్ వన్ రెజ్లర్, టోక్యో ఒలింపిక్స్ స్వర్ణపతక విజేత అయిన జపాన్‌కు చెందిన యీ సుసాకీని, మరో ప్రపంచశ్రేణి రెజ్లర్ ఉక్రెయిన్‌కు చెందిన ఒక్సానా లివాచ్‌లను మట్టికరిపించి ఫైనల్‌కు చేరిన వినేష్ ఫోగాట్(65వ ర్యాంకు) నిర్వాహకులు విసిరిన ఊహించని రివర్స్ పంచ్‌తో చతికిలపడింది. ఫైనల్‌కు అర్హత సాధించిన తర్వాత వినేష్ శరీర బరువు అకస్మాత్తుగా పెరగడాన్ని ఆమెతో పాటు శిక్షకులు ముందురోజు గుర్తించారు. దాంతో అప్రమత్తమై ఆ రోజు రాత్రితెల్లవార్లు వినేష్‌తో సహా అందరూ జాగారం చేసి మరీ ఆమె శరీర బరువు నిర్ణీత ప్రమాణాల మేరకు తగ్గించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశారు. అందులో భాగంగా వినేష్ సైక్లింగ్‌తో సహా చాలారకాల కసరత్తులు రాత్రంతా చేస్తూనే ఉంది. చివరికి ఆమె శరీరం నుంచి రక్తం కూడా తీసేశారు. జుత్తు కత్తిరించారు. ఆహారం కూడా సరిగ్గా తీసుకోలేదు. ఇంత చేసినా చివరికి బరువు పరీక్ష సమయానికి నిర్ణీత 50 కిలోల మీద కేవలం వంద గ్రాములు ఎక్కువ వచ్చింది. ఇటువంటి సందర్భాల్లో ఆమాత్రం బరువు తగ్గడానికి అప్పటికప్పుడు ఒక గంట సమయం ఇస్తారని పలువురు ఒలింపియన్లు స్పష్టం చేస్తున్నారు. 2008లో పురుషుల విభాగంలో రెజ్లింగ్‌లో భారత్‌కు కాంస్యం అందించిన విజేందర్‌సింగ్ ఇదే విషయం చెబుతూ నిర్వాహకుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశాడు. బరువు కాస్త ఎక్కువగా ఉంటే స్టీమ్ బాత్ వంటి వాటి ద్వారా తగ్గించుకునేందుకు అవకాశం ఇస్తారని ఆయన అన్నాడు. కానీ అటువంటి అవకాశం ఇవ్వకుండా ఎంతో ప్రతిభ చూపి ఫైనల్ వరకు వచ్చిన వినేష్‌లాంటి ప్రతిభావంతురాలిని చివరి మెట్టుపై నుంచి ఉన్నఫళంగా కిందికి తోసేయడం న్యాయం కాదని ఆయన వ్యాఖ్యానించాడు. మరో స్టార్ రెజ్లర్ భజరంగ్ పునియాతో పాటు అనేకమంది క్రీడా, సినీరంగ ప్రముఖులు వినేష్‌కు సంఘీభావం ప్రకటిస్తున్నా ఒక సువర్ణావకాశం చేజారడం మాత్రం తీర్చలేని లోటే. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడిగా గతంలో ఉన్న బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారంటూ దాదాపు ఏడాది క్రితం తన తోటి మహిళా రెజ్లర్లకు మద్దతుగా నిలిచి రోడ్లపైకొచ్చి పోరాడిన చరిత్ర వినేష్‌ది. ఆ పోరాటంలో భాగంగా ప్రభుత్వం తనకు ఇచ్చిన ఖేల్‌రత్నా అవార్డును ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేసింది. వివిధ పోటీల్లో సాధించిన పతకాలను గంగానదిలో విసిరేసేందుకు సిద్ధమైంది. చివరికి ఆ పోరాటం విజయం సాధించగలిగింది. అయితే తన సొంత క్రీడా రంగంలో మాత్రం రూల్స్ చట్రంలో చిక్కుకుని చివరి అంకంలో అనర్హతకు గురవడం వెనుక రాజకీయ కుట్ర కూడా ఉండి ఉండవచ్చన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినేష్ విషయంలో తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆమెకు అండగా నిలవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది.



ఒకనాడు ఇన్ఫోసిస్ గెస్ట్ హౌజ్ సర్వీస్ బాయ్.. ఇప్పుడు రెండు కంపెనీల సీఈవో!! విజయానికి నిర్వచనం.. ఈ డ్రాపవుట్ ప్రస్థానం! విజయానికి నిర్వచనమేంటని ఎవరైనా అడిగితే..? అతగాడి పేరు చెబితే చాలు.. స్కూల్ డ్రాపవుట్, ఓ కూలీ కొడుకు, 9వేల రూపాయలకు ఆఫీస్ బాయ్‌గా పనిచేసిన వ్యక్తి ఇప్పుడు రెండు కంపెనీలకు సీఈవో! చాలదా.. మరి విజయానికి ఆ నిర్వచనం..? 2015లో ఓ కారు యాక్సిడెంట్ తర్వాత మంచానికే పరిమితమైన సమయంలో తన ఉద్యోగాన్ని కూడా వదులుకోవాల్సి వచ్చింది భగత్. కానీ, సంకల్పబలం మెండుగా ఉన్న యువకుడు. పట్టుదల, కసితో ఎదగాలన్న ప్రయత్నమే భగత్‌ను రెండు కంపెనీల సీఈవోను చేసింది. స్టార్టప్‌ల రూపకల్పనలో ఇప్పుడు భగత్ పేరు ప్రస్తావించకుండా ఉండలేనంత స్థాయిలో ఎప్పటికప్పుడు పరిణామాలు మారిపోయే నేటి సాంకేతిక యుగంలో ఓ స్కూల్ డ్రాపవుట్ ఎదగిన తీరు నిజంగా సక్సెస్ స్టోరీనే.

## సోషల్‌మీడియా గ్రాఫిక్ టెంప్లేట్స్‌లో

# అతడో కొత్త అధ్యాయం!



యానిమేషన్, గ్రాఫిక్ ఇండస్ట్రీపై మక్కువ పెంచుకున్న దాదాసాహేబ్ భగత్ అనతికాలంలోనే ఎదిగిన తీరు అబ్బురపరుస్తుంది. మహారాష్ట్రలోని బీడ్ జిల్లాకు చెందిన భగత్ బాల్యం చదువంతా ఊర్లోనే గడిచినా.. ఎస్సెస్సీ తర్వాత భగత్ తన కుటుంబం తన చదువు కోసం ఆర్థికభారాన్ని భరించలేని స్థితిలో డ్రాపవుట్‌గా మిగిలిపోయాడు. కానీ, ఏదో ఒక ఉద్యోగం చేయకపోతే పొట్ట పోసుకోవడమైనా, ఇల్లు గడవడమైనా కష్టమనే ఉద్దేశంతో కెరీర్ కోసం పూణేకు పయనమయ్యాడు. ఎలాగోలా ఐటీఐ డిప్లమా పూర్తి చేసిన భగత్‌కు ఇండస్ట్రీయల్ సెక్టార్‌లో ఎంత యత్నించినా ఎలాంటి చిన్న ఉద్యోగం కూడా దొరకలేదు. కానీ, ప్రయత్నం ఫలించి ఇన్ఫోసిస్ గెస్ట్‌హౌజ్‌లో రూమ్ సర్వీస్ బాయ్ ఉద్యోగం దొరికింది. అంటే.. వచ్చినవారికి మంచినీళ్లు, కాఫీలు, టీలు అందించే పనికి, నెలకు 9వేల రూపాయల జీతానికి తన కెరీర్‌ను ప్రారంభించాడు.

అయితే, సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీకి లభిస్తున్న గుర్తింపునకు అక్కడే ఆకర్షితుడయ్యాడు. అదే సమయంలో ఆ కార్పోరేట్ ప్రపంచం భగత్‌ను ఊరించింది. కానీ, తనకు ఎస్సెస్సీ తర్వాత పై చదువుల్లేకపోవడం, కేవలం ఐటీఐ డిప్లమా మాత్రమే తన ఉన్నత చదువు కావడంతో ఒకింత నిరాశ కూడా తప్పలేదు. కానీ, ఆ సంస్థలో పనిచేస్తున్న కొందరికి భగత్ ఆసక్తి నచ్చింది. దాంతో అతణ్ని యానిమేషన్ అండ్ గ్రాఫిక్స్ ఫీల్డ్‌లో ఎంకరేజ్ చేశారు. అలా ఓవైపు ఉద్యోగం చేసుకుంటూనే యానిమేషన్‌లో కోర్స్ పూర్తి చేశాడు. దాంతో భగత్‌కు ముంబైలో ఓ యానిమేషన్ కంపెనీలో ఓ ఉద్యోగం దొరికింది. కానీ, ఆ ఉద్యోగాన్ని వదిలేసిన భగత్ ఆ తర్వాత హైదరాబాద్ బాట పట్టాడు.

హైదరాబాద్‌లో డిజైన్ అండ్ గ్రాఫిక్స్‌కు సంబంధించిన ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తూ మరోవైపు ఏకంగా పైథాన్, సీ ప్లస్ ప్లస్ వంటివి నేర్చుకున్నాడు. అదే సమయంలో గ్రాఫిక్స్ తయారీకి వెచ్చించే అధిక సమయం భగత్‌ను ఆలోచింపజేసింది.

దాంతో భగత్‌లో మెరిసిన ఆ ఆలోచనే అతడి కెరీర్‌ను మలుపులు తిప్పింది. గ్రాఫిక్స్, విజువల్ ఎఫెక్ట్స్ తయారు చేయడానికి పడుతున్న అధిక సమయాన్ని దృష్టిలో పెట్టుకున్న భగత్ వాటిని టెంప్లేట్స్‌గా మార్చి అవసరమైనప్పుడు వాటిని తిరిగి ఉపయోగించుకునే విధంగా ఓ డిజిటల్ లైబ్రరీని తయారు చేయాలని సంకల్పించాడు. అలాంటి విజువల్ ఎఫెక్టివ్ టెంప్లేట్స్‌తో మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వాలనుకుంటున్న భగత్‌ను యాక్సిడెంట్ రూపంలో విధి మరోసారి వెక్కిరించిది. దాంతో సుదీర్ఘకాలం ఇంటికే పరిమితమైన భగత్ తన ఉద్యోగాన్ని వదిలేయాల్సి వచ్చింది.

కానీ, ఏది జరిగినా మన మంచికే అనుకునే మనస్తత్వముంటే భగత్ లాగా ఎదుగొచ్చు అనేలా భగత్ ప్రస్థానం తిరిగి మళ్లీ ప్రారంభమైంది. తాను బెడ్‌కే పరిమితమైన కాలమంతా రీయూజేబుల్ టెంప్లేట్స్‌తో డిజిటల్ లైబ్రరీని మరింత సమర్థవంతంగా తయారు చేసుకున్నాడు. అలా 2015లో నైంత్ మోషన్ పేరుతో సొంతంగా స్టార్టప్ ప్రారంభించాడు. భగత్ మార్కెటింగ్ స్కిల్స్, సమర్థతతో.. కేవలం అతి తక్కువ సమయంలోనే ప్రపంచ వ్యాప్తంగా 6వేల మంది కస్టమర్స్‌ను తయారు చేసుకోగలిగాడు. వాటిల్లో ప్రముఖ ఛానల్ బీబీసీతో పాటు మ్యూజిక్ ఛానల్ 9 ఎక్స్‌ఎం వంటివి కూడా ఉండటం విశేషం.

అలాగే, డోర్ గ్రాఫిక్స్ పేరిట సమాంతరంగా తన రెండో కంపెనీని ప్రారంభించాడు భగత్. సోషల్ మీడియా గ్రాఫికల్ వీడియోస్ కోసం.. క్యాన్వా అనే ప్లాట్‌ఫామ్ తరహాలో ఒక టెంప్లేట్ లైబ్రరీని ప్రారంభించిన భగత్ కోవిడ్–19 దెబ్బకు పూణే నుంచి తన వేదికను తన స్వగ్రామమైన బీడ్‌కు మార్చేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది. బీడ్‌లో ఇంటర్నెట్ ఫెసిలిటీస్‌కు సంబంధించి ఇబ్బంది ఏర్పడటంతో.. 4జీ నెట్‌వర్క్ అందుబాటులో ఉన్న ఒక హిల్ స్టేషన్‌పై ఓ గది కిరాయి తీసుకున్నాడు. తను ఎదగడానికి యానిమేషన్, గ్రాఫిక్స్‌లో దోహదపడ్డ మరికొందరి సహకారంతో పాటు స్థానిక యువతకు శిక్షణనిస్తూ దూగ్రాఫిక్స్ కంపెనీ ఆపరేషన్స్‌ను ఆ హిల్ స్టేషన్ నుంచి ప్రారంభించాడు. సరిగ్గా ఏడాది తిరిగేసరికి, 10వేల మంది యాక్టివ్ యూజర్స్ సంఖ్య తన సోషల్ మీడియా గ్రాఫికల్ టెంప్లేట్స్ వినియోగదారులుగా మారిపోయారు. ముఖ్యంగా పూణే, ముంబై, ఢిల్లీ, బెంగళూర్ వంటి చోట్ల నుంచి అధికసంఖ్యలో యూజర్స్ తయారుకాగా, జపాన్, ఆస్ట్రేలియా, యూకే నుంచి కూడా తన దూగ్రాఫిక్స్ టెంప్లేట్స్‌కు కొద్ది మంది ఆకర్షితులవ్వడంతో భగత్ స్టార్టప్ కంపెనీల పేరు మార్మోగింది. ప్రధాని మోదీ చెప్పే ఆత్మ నిర్భర్ భారత్‌కు నిలువెత్తు సాక్షిగా ఇప్పుడు భగత్ దూగ్రాఫిక్స్ అనే సంస్థ పూర్తి స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో తయారైన మొట్టమొదటి ఇండియన్ డిజైన్ పోర్టల్‌గా గుర్తింపు పొందడం విశేషం.

– రమణ కొంటికర్ల

బాపు గారి ఉత్తర రామాయణం. వాల్మీకి ఉత్తర రామాయణంలో కవలలు ఇద్దరు అబ్బాయిలు. బాపు గారి ఉత్తర రామాయణంలో ఒకరు అమ్మాయి, మరొకరు అబ్బాయి. బాపు సినిమా అంటేనే రామాయణం వాసన అంతర్లీనంగా ఉండాల్సిందే. 1975 లో వచ్చిన ఈ బ్లాక్ బస్టర్ ముత్యాలముగ్గు సినిమా టైటిల్సే మంగళంపల్లి బాల మురళీకృష్ణ శ్రీరామ జయరామ సీతారామా అనే పాటతో పడతాయి. బాపు గారు ఈ పాటతో మనల్ని తన అధీనంలోకి లాగేసుకుంటాడు. కె.విశ్వనాథ్‌కు శంకరాభరణం సినిమా ఎలాగో , బాపుకు ఈ ముత్యాల ముగ్గు సినిమా అలా . వీరిద్దరివి ఇతర సినిమాలు గొప్పవి కాదు అని కాదు. వీరి పేరు చెప్ప గానే ప్రేక్షకులకు ఈ సినిమాలే ముందు గుర్తు కొచ్చేవి.




నటుడు శ్రీధర్ హీరోగా నిలదొక్కుకున్నాడు. కాంతారావు, సూర్య కాంతం, జయమాలిని ప్రభృతులు నటించారు. సిని మా, పాటలు యూట్యూబులో ఉన్నాయి. తెలుగు సినిమా రంగం సగర్వంగా చెప్పుకోగలిగే దృశ్య, శ్రవణ కావ్యం ముత్యం లాంటి ఈ ముత్యాల ముగ్గు సినిమా. ఎన్నిసార్లయినా ఆస్వాదించ వచ్చు. బాపు, ముళ్ళపూడి సంయుక్త ప్రయత్నం ఎంత గొప్పది అంటే ఈ సినిమాలో ఒక్క డైలాగుని కాని, ఒక్క సీనుని కాని తీసేయ లేము. మొత్తం సినిమా ట్రూపుకి హేట్సాఫ్. ఓ మాయాబజార్, ఓ గుండమ్మ కథ, ఓ ప్రేమనగర్, ఓ శంకరాభరణం, ఓ ముత్యాలముగ్గు.

# తెలుగు సినిమా చరిత్రకే ఆణి 'ముత్యం'!

ముత్యాలముగ్గు సినిమా ప్రాశస్త్యం గురించి, సినిమాలో ప్రతీ సాంకేతిక అంశం గురించి ఓ ఎం.ఫిల్ చేసేయవచ్చు. సినిమా మొత్తం మీద ఓ రెండు మూడు పీహెచ్‌డీలు చేయవచ్చు. అంత గొప్ప సినిమా ఈ ముత్యాలముగ్గు. నటీనటులకు మేకప్ లేకుండా సహజత్వానికి దగ్గరగా ఉండాలనే ఆలోచన రావటమే ఈ సినిమా వైవిధ్యానికి, విజయానికి ప్రధాన కారణం.

ఈ సినిమా చాలామంది నటీనటులకు పేద్ద బ్రేకుల్నే ఇచ్చింది. తీర్పు సినిమాలో అరంగేట్రం చేసిన సంగీతకు నట జీవితాన్ని ప్రసాదించింది. ముఖ్యంగా ఈ సినిమాలో చెప్పుకోవాల్సింది కాంట్రాక్టర్ రావు గోపాలరావు పాత్ర, ఆయన నటన. ఆయన కాంబినేషన్లో మాడా, కాకరాల, ముక్కామల, అల్లు రామలింగయ్య పాత్రలు, నటనలు, ముఖ్యంగా ముళ్ళపూడి వారి డైలాగులు ఈరోజుకీ ప్రేక్షకుల కళ్ళ ముందు తారట్లాడుతుంటాయి. అందాలరాముడు సినిమాతో అరంగేట్రం చేసిన నూటొక్క జిల్లాల అందగాడు నూతన్‌ప్రసాద్ నిత్య పెళ్ళికొడుగ్గా స్థిరమైన నటస్థానాన్ని పొందాడు. బేబీ రాధ, మాస్టర్ మురళి, ఆర్జా జనార్ధనరావు, ఆంజనేయస్వామి ఒక టీం. ఆంజనేయస్వామి ఈ సినిమాలో ప్రధాన పాత్రధారి. హలం నట జీవితంలో ఓ మైలురాయి. రస హృదయులైన ప్రేక్షకులు ఈమె పాత్రను, నటనను, డైలాగులను మరచిపోలేరు.

కె.వి.మహదేవన్ సంగీత దర్శకత్వంలో పాటలన్నీ ఆణిముత్యాలే. ఆరుద్ర వ్రాసిన ముత్యమంతా పసుపు ముఖమెంతొ ఛాయా, గుంటూరు శేషేంద్ర శర్మ వ్రాసిన నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది పాటలు సూపర హిట్. సి.నారాయణరెడ్డి వ్రాసిన పాటలు గోగులు పూచే గోగులు కాచే ఓ లచ్చ గుమ్మడి, ఏదో ఏదో అన్నది, ఎంతటి రసికుడివో తెలిసెరా సూపర్ డూపర్ హిట్.

నూజివీడు ధర్మా అప్పారావు కళాశాల ఉపన్యాసకులు, ప్రముఖ రచయిత ఎమ్వీయల్ నరసింహారావు ఈ సినిమాకు నిర్మాత. 12 లక్షల పెట్టుబడితో సినిమా తీస్తే కళా హృదయులు తెలుగు ప్రేక్షకులు రెండు కోట్ల రూపాయలను ఇచ్చారు. హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం కేంద్రాలలో సిల్వర్ జూబిలీ ఆడింది. 12 సెంటర్లలో వంద రోజులు ఆడింది. మా గుంటూరులో విజయ టాకీసులో ఆడింది. హిందీలోకి జీవనజ్యోతి టైటిల్‌తో రీమేక్ అయింది. జాతీయ స్థాయిలో ఉత్తమ చిత్రం పురస్కారం పొందింది. ఈ సినిమా ఫొటోగ్రఫీ డైరెక్టర్ ఇషాన్ ఆర్యకు ఉత్తమ సినిమాటోగ్రఫీ అవార్డు లభించింది.

హైదరాబాదులోని గ్యాన్‌బాగ్ పేలసులో ఇండోర్ షూటింగ్ అంతా. 1890 లో నిర్మించబడిన ఈ పేలస్ చాలా ఇంపోజింగుగా ఉంటుంది. ఔట్‌డోర్ షూటింగ్ అంతా గోదావరి, కోనసీమ, కలిదిండి గ్రామం. బాపు గారి సినిమా అంటే తల్లి గోదావరి లేకుండా ఎలా !!!

– సుబ్రమణ్యం దోగిపర్తి

## విశ్వక్‌సేన్‌తో అనుదీప్






'ప్రిన్స్' తరవాత అనుదీప్ ఖాళీ అయిపోయాడు. చిరంజీవికి ఓ కథ చెప్పాడని వార్తలొచ్చాయి. ఆ తరవాత రవితేజతో సినిమా ఓకే అయ్యింది. అయితే చివరి నిమిషంలో ఈ ప్రాజెక్ట్ నుంచి రవితేజ తప్పుకొన్నాడు. దాంతో అనుదీప్ మళ్లీ ఖాళీ. రవితేజ ఎప్పుడైతే నో చెప్పాడో అప్పుడే విశ్వక్‌సేన్‌తో అనుదీప్ కమిట్ అయ్యాడని, ఈ సినిమాని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ రూపొందించనుందని వార్తలొచ్చాయి. ఇప్పుడు అదే నిజమైంది. అనుదీప్ దర్శకత్వంలో విశ్వక్‌సేన్ కథానాయకుడిగా ఓ సినిమా చేస్తున్నట్టు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధికారికంగా ప్రకటించింది. విశ్వక్ నటించే 14వ చిత్రమిది. పూర్తిస్థాయి కుటుంబ కథా చిత్రంగా ఈ కథని మలుస్తున్నామని చిత్రబృందం ప్రకటించింది. టీజీ విశ్వ ప్రసాద్ నిర్మాతగా వ్యవహరిస్తారు. భీమ్స్ ఈ చిత్రానికి సంగీతాన్ని సమకూరుస్తారు. మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో వెల్లడిస్తారు. విశ్వక్ ప్రస్తుతం 'మెకానిక్ రాకీ' సినిమాతో బిజీగా ఉన్నాడు. అక్టోబరులో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆ తరవాతే అనుదీప్ సినిమా సెట్స్‌పైకి వెళ్లొచ్చు. – తెలుగు 360.కామ్ సౌజన్యంతో...

## మాళవిక గ్లామర్ బ్లాస్ట్ ఎవరైనా పోటీ ఇవ్వగలరా?

**నార్త్ ఇండియన్ ముద్దుగుమ్మలు గ్లామర్‌షో విషయంలో కాస్తా స్పీడ్‌గా ఉంటారనే సంగతి అందరికి తెలిసిందే. అందుకే వారికి హీరోయిన్స్‌గా ఆఫర్స్ ఎక్కువ వస్తుంటాయి. అందంతో పాటు నటనలో కూడా ఆకట్టుకునే బ్యూటీస్ స్టార్ హీరోయిన్స్‌గా మారుతారు. సౌత్‌లో స్టార్ హీరోయిన్స్ గా సక్సెస్ అయిన నార్త్ ఇండియన్ భామలని చూసుకుంటే కాజల్ అగర్వాల్, తమన్నా, రకుల్ ప్రీత్ సింగ్ లాంటి టాప్ లిస్ట్ ఎక్కువగానే ఉంది. అయితే ఈ జెనరేషన్ ఎప్పటికప్పుడు కొత్త కొత్త హీరోయిన్స్ గ్లామర్ ప్రపంచంలోకి వస్తూ ఆడియెన్స్‌ను ఎట్రాక్ట్ చేస్తున్నారు. దీంతో ఎవరు ఎక్కువ కాలం స్టార్ హీరోయిన్స్‌గా కొనసాగలేకపోతున్నారు. కొంతమంది బ్యూటీస్ అందం, అభినయంతో ఆకట్టుకున్న సరైన సక్సెస్ లు సాధించలేక కెరియర్ లో వెనుకబడిపోతారు. బ్యాడ్‌లక్ బ్యూటీస్‌గా మిగిలిపోతారు. అలాంటివారిలో మాళవిక శర్మ కనిపిస్తుంది.**


నేల టిక్కెట్టు సినిమాతో హీరోయిన్‌గా మాళవిక శర్మ కెరియర్ స్టార్ట్ చేసింది. తరువాత రామ్‌కి జోడీగా రెడ్ మూవీలో నటించింది. ఈ సినిమా హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ ఏడాది తెలుగులో భీమా, హరోం హర సినిమాలతో ఈ బ్యూటీ ప్రేక్షకుల ముందు కొచ్చింది. అయితే ఈ సినిమాలు రెండు డిజాస్టర్ అయ్యాయి. గ్లామర్ షో విషయంలో మాళవిక శర్మ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుంది. కానీ బ్రేక్ ఇచ్చే సినిమా పడటం లేదు. ఈ బ్యూటీ ఓ వైపు నటిగా కెరియర్ కొనసాగిస్తూనే లాయర్‌గా కూడా ప్రాక్టీస్ మొదలెట్టింది. ఇన్ స్టాగ్రామ్‌లో మాళవిక శర్మ చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు జీన్ ప్యాంట్ వేసుకొని పైన షర్టు బటన్స్ తీసేసి అదిరిపోయే అందాలతో ఫోటోకి ఫోజులిచ్చింది. ఈ ఫోటోలో ఆమె అందాన్ని చూస్తూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. టాలీవుడ్ దర్శకులు మాళవిక శర్మ గ్లామర్‌ని కరెక్ట్‌గా సిల్వర్ స్క్రీన్ పై ప్రెజెంట్ చేయడం లేదని మరికొందరు అంటున్నారు. ఒక్క సక్సెస్‌తో మాళవిక శర్మకి బ్రేక్ వస్తే ఆమెని ఇంకెవరు ఆపలేరని ఇంకొందరు కామెంట్స్ చేస్తున్నారు.

– తుపాకి.కామ్ సౌజన్యంతో...



# ఈ దేశ ప్రతిష్ఠ కేవలం 100 గ్రాములు






**దేశంలో గెలిచేది ఆటగాళ్లు కాదు.. సామాన్యులు కాదు.. వ్యవస్థలు, ఆ వ్యవస్థలను గుప్పెట పెట్టుకున్న కొద్ది శాతం ప్రజలు. ఈ ఆటలో అందరూ పావులే. ఒక్కోసారి మనకు లబ్ధి కలిగినట్లు అనిపిస్తుంది.. అంతే ఆనందపడిపోతాం. ఇంతలో మన వేళ్లతో మన కన్నే పొడిచేస్తారు.. కాసేపు బాధపడతాం. తేలిగ్గా తీసుకుని జరిగేది ఇదే అనుకొని ఆ వ్యవస్థలకు లొంగి బతకటం నేర్చుకుంటే గొప్పోడివి అవుతావు. కానీ, ఈ వ్యవస్థల్ని మార్చాలని సీరియస్‌గా తీసుకుంటే ఆ శక్తుల ముందు నిలబడటం కష్టం. తేలిగ్గా తీసుకోవటం తప్ప చేయగలిగేది ఏమీ లేదు. సారీ వినేశ్ ఫొగట్.**

(మొదటిపేజీ తరువాయి)

వినిపిస్తున్నాయి. టీమ్ ఇండియా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దిన్‌షా పార్దీవాలా, కోచ్, న్యూట్రిషనిస్ట్, ఐవోఏ చీఫ్ పీటీ ఉష చెప్పిన దాని ప్రకారం.. ఇది సపోర్టింగ్ స్టాఫ్ తప్పే అని తెలుస్తున్నది.

రెజ్లింగ్‌లో ఏ ఈవెంట్ అయినా రెండు రోజుల్లో ముగిసిపోతుంది. అలాగే మహిళల 50 కేజీల ఫ్రీ స్టైల్ విభాగం మ్యాచ్‌లు మంగళ, బుధవారాలు షెడ్యూల్ చేశారు. ఈ రెండు రోజులు ఉదయం పూట వెయిట్-ఇన్ తప్పకుండా ఉంటుంది. రెజ్లర్ నిర్దేశిత బరువు ఉన్నారా? లేదా? అని చెక్ చేస్తారు.




సాధారణంగా ప్రపంచంలో ఏ రెజ్లర్ అయినా తన సాధారణ బరువు కంటే కాస్త తక్కువ ఉండే విభాగంలోనే పోటీ పడతారు. వినేశ్ ఫొగట్ మాత్రమే కాదు.. తన ప్రత్యర్థులు కూడా 50 నుంచి 51.99 కిలోల మధ్య ఉంటారు.

అయితే.. వెయిట్-ఇన్ కార్యక్రమానికి ముందు నుంచి రెజ్లర్లకు నీళ్లు, ఆహారం పెద్దగా ఇవ్వరు. వాళ్ల బరువు పెరగకుండా చూడాల్సిన బాధ్యత న్యూట్రిషనిస్ట్‌లదే. ఉదయం పూట కూడా ఒకసారి చెక్ చేసి.. బరువు తగ్గించడానికి సోనా-బాత్, ట్రెడ్‌మిల్, స్కిప్పింగ్ వంటివి చేయించి చెమటను బయటకు పంపుతారు. సాధారణంగా మన తాగే నీళ్లు ఒంటి బరువును విపరీతంగా పెంచుతాయి. ఒక అరలీటరు నీళ్లు బయట పావుకిలో బరువు ఉంటాయని అనుకుంటే.. తాగి శరీరంలోకి వెళ్లిన తర్వాత అది కనీసం ముప్పావు కిలో బరువును పెంచుతుంది. అందుకే వెయిట్-ఇన్‌కు ముందు కనీసం నీళ్లు కూడా తాగించరు. ఒకసారి వెయిట్-ఇన్‌లో నిర్దేశిత బరువు ఉంటే.. అప్పుడు బౌట్‌లకు ముందు శక్తి కోసం హై ఎనర్జీ ఫుడ్, నీళ్లు తీసుకుంటారు. ఇదంతా న్యూట్రిషనిస్ట్‌ల పర్యవేక్షణలో జరుగుతుంది.

మంగళవారం వెయిట్-ఇన్ సమయంలో సరైన బరువే ఉన్న వినేశ్ ఫొగట్.. బౌట్‌కు ముందు ఎనర్జీ ఫుడ్ తీసుకుంది. బౌట్ సమయంలో నీళ్లు తాగింది. మొత్తంగా నిన్న 1.5 కేజీల న్యూట్రిషన్ ఫుడ్ తీసుకున్నట్లు తెలిసింది. బౌట్ తర్వాత కోచ్ వెయిట్ చూస్తే.. చాలా ఎక్కువగా కనిపించింది.

అయితే న్యూట్రిషనిస్ట్ మాత్రం ఉదయం కల్లా తగ్గిస్తానని కాన్ఫిడెంట్‌గా చెప్పినట్లు డాక్టర్ దిన్‌షా పార్దీవాలా వెల్లడించారు. అయితే నిన్న సాయంత్రం బౌట్‌కు ఇవ్వాళ వెయిట్-ఇన్‌కు మధ్య సమయం చాలా తక్కువగా ఉంది. ఉదయం 7.15 నుంచి 7.30 మధ్య వెయిట్-ఇన్ చేయాల్సి ఉండగా.. రాత్రంతా హార్డ్ ఎక్సర్‌సైజ్‌లు చేశారు. నీళ్లు తీసుకోకుండా సోనా బాత్ వంటివి చేసింది. చివరి క్షణంలో వెయిట్ తగ్గించడానికి హెయిర్ కట్ చేశారు. జెర్సీ కొలతలు కూడా తగ్గించారు. కానీ 100 గ్రాములు ఎక్కువగానే ఉన్నది. మరో గంట సేపు సమయం అడిగినా.. ఐవోసీ ఇవ్వలేదు. దీంతో వినేశ్ ఫొగట్ డిస్‌క్వాలిఫై అవక తప్పలేదు.



వినేశ్ ఫొగట్‌ను పర్యవేక్షించిన డైటీషియన్ కమ్ న్యూట్రిషనిస్ట్ తప్పుగా అంచనా వేయడమే కాకుండా.. కొన్ని గంటల్లోనే బరువు తగ్గించగలనని భావించాడు. బౌట్‌కు ముందు తీసుకున్న ఆహారం.. మూడు వరుస బౌట్ల కారణంగా వెయిట్ పెంచి ఉండదని అనుకున్నాడు. అందుకే బౌట్‌ల సమయంలో నీళ్లు కూడా ఎక్కువగా తాగించాడు. తీరా రాత్రి బరువు చూస్తే.. చాలా ఎక్కువగా ఉంది. పొద్దున కల్లా తగ్గిస్తాననే భ్రమలో.. సాధారణంగా చేసే కంటే కాస్త హార్డ్ ఎక్సర్‌సైజులే మామూలుగా చేయించారు. కానీ ఉదయం బరువు తగ్గలేదని తెలిసి హడావిడి చేసినట్లు సమాచారం. చివరకు 52.01 కేజీల వద్ద వినేశ్ బరువు తూగింది.

ఇందులో వినేశ్ తప్పు ఏ మాత్రం లేదని.. బరువు పెరగడం, తగ్గించడం అనేది పూర్తిగా సపోర్ట్ స్టాఫ్ బాధ్యతే అని డాక్టర్ దిన్‌షా పార్దీవాలా చెప్పారు. పీటీ ఉష కూడా ఈ విషయంలో తన విచారం వ్యక్తం చేశారు. తప్పు ఎవరిది అయినా.. వినేశ్‌కు జరిగిన దానిపై తాను చాలా దిగ్భ్రాంతి చెందానని అన్నారు. ఇకపై అథ్లెట్లు బరువు విషయంలో కచ్చితంగా నిబంధనలు పాటించాలని సూచించారు.

ఇక వినేశ్ ఇవ్వాళ తీవ్ర అస్వస్థకు గురయ్యారనేది అవాస్తవమే. ఆమె బరువు తగ్గడానికి నీళ్లు తాగకపోవడంతో డీహైడ్రేషన్‌కు గురయ్యారు. సాధారణంగా రెజ్లర్లు బౌట్స్ తర్వాత డీహైడ్రేషన్‌కు గురవుతారు. వెంటనే శక్తి కోసం ఐవీ ఫ్లూయిడ్స్ ఇస్తారు. ఫొగట్ కూడా ఉదయం వెయిట్-ఇన్ తర్వాత వీక్‌గా ఉండటంతో ఐవీ ఫ్లూయిడ్స్ ఇచ్చారు. ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్లు పీటీ ఉష చెప్పారు.

ఇన్‌పుట్స్: ఒలింపిక్స్ అధికారిక వెబ్‌సైట్‌లోనే నిన్న, ఈ రోజు ఏం జరిగిందో తెలిపారు. దీంతో పాటు రాయిటర్స్, ఏపీ వంటి న్యూస్ ఏజెన్సీలు ప్యారీస్‌లో ఏం జరిగిందో రిపోర్టు చేశాయి.

దేశంలో గెలిచేది ఆటగాళ్లు కాదు.. సామాన్యులు కాదు.. వ్యవస్థలు, ఆ వ్యవస్థలను గుప్పెట పెట్టుకున్న కొద్ది శాతం ప్రజలు. ఈ ఆటలో అందరూ పావులే. ఒక్కోసారి మనకు లబ్ధి కలిగినట్లు అనిపిస్తుంది.. అంతే ఆనందపడిపోతాం. ఇంతలో మన వేళ్లతో మన కన్నే పొడిచేస్తారు.. కాసేపు బాధపడతాం. తేలిగ్గా తీసుకుని జరిగేది ఇదే అనుకొని ఆ వ్యవస్థలకు లొంగి బతకటం నేర్చుకుంటే గొప్పోడివి అవుతావు. కానీ, ఈ వ్యవస్థల్ని మార్చాలని సీరియస్‌గా తీసుకుంటే ఆ శక్తుల ముందు నిలబడటం కష్టం. తేలిగ్గా తీసుకోవటం తప్ప చేయగలిగేది ఏమీ లేదు. సారీ వినేశ్ ఫొగట్.

మహిళా అథ్లెట్ల మీద లైంగిక వేధింపులు జరుగుతున్నాయి అని ధర్నాలు చేసినా పట్టించుకోని ప్రధానమంత్రిని కలవటానికి కూడా నిరాకరించినందుకు నిరసనగా తనకు అప్పటికే ఉన్న ఖేల్‌రత్న, అర్జున అవార్డులను తిరిగి ఇచ్చిన వినేష్ ఫొగట్ నేడు ఒలింపిక్స్‌లో ఫైనల్‌కు చేరింది. దేశంలో ఇంత జనాభా ఉంది.. అయినా మనకు మెడల్స్ రావటం లేదని అని బాధపడే బదులు ఆటగాళ్లకు అండగా నిలబడితే పరిస్థితులు చక్కబడతాయి, మెడల్స్ అవే వస్తాయి. **- సత్యం ఇంటర్నెట్ డెస్క్**

## పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్‌గా జయలక్ష్మి





**(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)**

పీఎస్ఎన్ మున్సిపల్ హైస్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్‌గా పల్లా జయలక్ష్మి, వైస్‌చైర్‌పర్సన్‌గా అక్కినపల్లి ప్రియాంక ఎన్నికయ్యారు. పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు ప్రధానోపాధ్యాయులు బలివాడ భాస్కరరావు ఆధ్వర్యంలో గురువారం జరిగాయి. ఈ ఎన్నికల్లో పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్‌గా జయలక్ష్మి, వైస్ చైర్‌పర్సన్‌గా ప్రియాంక, సభ్యులుగా కే.కృష్ణవేణి, బి.కళ్యాణి, పి.ఉషారాణి, కె.శంకరరావు, కె.గౌరీ, ఎం.అన్నపూర్ణ, ఎం.అనురాధ, కే.గాయత్రి, పి.రాజేశ్వరి, జి.రాము, పి.లక్ష్మిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన సభ్యులు, చైర్‌పర్సన్లు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎస్.శంకరరావు, ఏ.చిన్నవాడు, పీవీ రమణ, పి.రమణకుమారి, టి.శ్రీపూర్ణిమ, పైడి భాగ్యలక్ష్మి, కె.చంద్రకళ, ఈ.గౌరీ, సీహెచ్ విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల ఆవశ్యకత తెలుసుకోవాలి

### ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నర్సింహమూర్తి

**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

తల్లిపాల ఆవశ్యకత తెలుసుకోవాలని ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సనపల నర్సింహమూర్తి కోరారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా శ్రీకాకుళం ఐఎంఏ, ఐఏపీ ఆధ్వర్యంలో స్కై కాలేజీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, విజయ్ నర్సింగ్ కాలేజ్ సహకారంతో కాలేజీలోని విద్యార్థులకు తల్లిపాల ప్రాముఖ్యతను తెలిపేలా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిపాలు శిశువుకు పట్టడంపై ఉన్న అపోహలను తొలగించాల్సిన ఆవశ్యకతను తెలియజేశారు. ఈ సందర్భంగా తల్లిపాల ఆవశ్యకత తెలిపే సాంకేతిక వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. కార్యక్రమంలో స్కై కాలేజీ అసోసియేట్ డీన్ డాక్టర్ వి.శ్రావణి, విజయ నర్సింగ్ కాలేజీ వైస్ ప్రిన్స్‌పల్ డాక్టర్ శ్రీపార్వతి, ఐఎంఏ జాయింట్ కార్యదర్శి ఈ.శిరీష, మహిళా విభాగం అధ్యక్షులు డాక్టర్ ఎన్.హర్షవల్లి, కార్యదర్శి జి.భవానీ, వైద్యులు రేఖ, అనిత, ఎన్.విజయ్‌కుమార్, వినోద్ కుమార్, జ్యోష్న తదితరులు పాల్గొన్నారు.




## రిమ్స్‌కు 15 సీలింగ్ ఫ్యాన్లు వితరణ




**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

శ్రీకాకుళం నగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి 15 సీలింగ్ ఫ్యాన్లను ఏలియన్స్ క్లబ్ మిత్ర సభ్యులు గురువారం పంపిణీ చేశారు. శ్రీకాకుళం నగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే పేషంట్స్ దోమలు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నారని, సరిపడా ఫ్యాన్లు లేవని తెలియడంతో ఏలియన్స్ క్లబ్ మిత్ర సభ్యులు, స్నేహితులు ఆర్థిక సహకారంతో రిమ్స్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షకీలా, అకౌంటెంట్ శ్రీనివాస్‌లకు అందజేసినట్లు క్లబ్ ప్రెసిడెంట్ పొట్నూరు సూర్యప్రకాశరావు తెలిపారు. ఓరియంట్ 12 ఫ్యాన్లు, 3 క్రాంప్టన్ ఫ్యాన్లు కలిపి రూ.25వేలతో కొనుగోలు చేశామన్నారు. వీటిని మంచిగా వియోగించాలని సూచించారు. ఈ సేవా కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏలియన్స్ క్లబ్ మిత్ర అధ్యక్షులు పొట్నూరు సూర్యప్రకాశరావు, సెక్రటరీ పీవీ కృష్ణారావు, శాసనపురి త్రినాథరావు, ఊణ్ణ మన్మథరావు, ఇప్పిలి శ్రీనివాసరావు, కింతలి దాలిశెట్టి, జామి శ్రీనివాసరావు, వీవీ రామరాజు, ఎ.నాగేశ్వరరావు, కాశీవిశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## మందుబాబులపై స్పెషల్‌డ్రైవ్

**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై పోలీసులు బుధవారం సాయంత్రం నగరంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. రూరల్ సీఐ ఎల్.సన్యాసినాయుడు ఆధ్వర్యంలో ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కామేశ్వరరావు, స్పెషల్ పార్టీ, పోలీస్ సిబ్బందితో వాంబే కాలని, దమ్ములవీధి, కంపోస్ట్ కాలని, హయాతినగర్, అంబేద్కర్ జంక్షన్, 80 అడుగుల రోడ్డు బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించే వారిని గుర్తించి వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేక డ్రైవ్‌లో 25 మంది మద్యం సేవించిన వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలో నిరంతరంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని, బహిరంగ మద్యం సేవించి వారిపై కేసులు నమోదు చేస్తామని సీఐ తెలిపారు.

## 117 జీవోను రద్దు చేయాలి: డీటీఎఫ్ డిమాండ్

**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన ఉపాధ్యాయుల పని సర్దుబాటు నియమ నిబంధనలు 117 జీవోను రద్దు చేయాలని డీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పూజారి హరిప్రసన్న, పేడాడ కృష్ణారావు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జీవో 119కు అనుగుణంగా ఉపాధ్యాయుల పని సర్దుబాటుకు సమాయత్తం కావడాన్ని తీవ్రంగా ఖండించారు. జీవోలో అసంబద్ధమైన ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి, ఆంగ్ల భాషా మాధ్యమం, సెక్షన్ల విధానం తదితరాలు సవరించకుండానే పని సర్దుబాటు చేయడం వల్ల విద్యారంగానికి తీవ్ర విఘాతం కలుగుతుందని భావిస్తున్నామని పేర్కొన్నారు. 117 జీవోను రద్దు చేసి, రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, పని సర్దుబాటు అయ్యే విధానాలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అమ్మపాలతోనే బిడ్డకు ఆరోగ్యం

**(సత్యంన్యూస్, శ్రీకాకుళంఅర్బన్)**



అమ్మపాలు అమృతమని, బిడ్డ పుట్టిన గంట లోపల బిడ్డకు పాలు ఇవ్వడం వల్ల తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని 9వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జి జి.కోటేశ్వరరావు అన్నారు. బలగ సెక్టార్ పరిధిలో సానావీధి 1, 2 కామరాజమ్మ, పాదాలమ్మ గుడి అంగన్వాడీ కేంద్రాల్లో సూపర్‌వైజర్ పి.యశోద ఆధ్వర్యంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లులు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉంటారన్నారు. సూపర్‌వైజర్ యశోద మాట్లాడుతూ తల్లి బిడ్డకు పాలివ్వడం వల్ల బ్రెస్ట్‌కేన్సర్‌కు దూరంగా ఉండవచ్చున్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జి. దుర్గాభవానీ, బి.చిన్నారావు, బి.మధుసూదనరావు, అంగన్వాడీ కార్యకర్తలు ఆర్.లక్ష్మి, జె.ఉమావతమ్మ, ఇందిర, విమలకుమారి, ఆయాలు టి.లక్ష్మి, వి.లక్ష్మి, తల్లులు పాల్గొన్నారు.

## లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అసోసియేషన్ విలీనం



**(సత్యంన్యూస్, శ్రీకాకుళం)**

జిల్లా లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో శ్రీకాకుళం పట్టణ లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ అసోసియేషన్‌ని విలీనం చేసినట్టు యునైటెడ్ అసోసియేషన్‌కు ఇంజనీర్ ముని శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక ఒక హోటల్‌లో నిర్వహించిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఉభయ సంఘాలు తీర్మానం ద్వారా అధ్యక్షుడిగా ముని శ్రీనివాసరావు కొనసాగడానికి ఏకగ్రీవంగా అంగీకరించాయి. అసోసియేషన్‌కు కె.వెంకటేష్‌ని జనరల్ సెక్రటరీగా, చిట్టూరి వీరభద్రరావు, బూర్ల సత్యనారాయణ, వి.శ్రీనివాసరావులు వైస్ ప్రెసిడెంట్లుగా, మరో ముగ్గురికి జాయింట్ సెక్రటరీలుగా, ఇంకో ఐదుగురు ఈసీ మెంబర్లు నూతనంగా అసోసియేషన్‌లోకి తీసుకున్నట్టు తెలిపారు. కోశాధికారిగా వైశ్యరాజు పృధ్వీరాజుని ఎన్నుకున్నారు. ఈ అసోసియేషన్‌కి ఇదివరకే ఉన్న మిగతా కార్యవర్గం యధాతథంగా కొనసాగుతారని అబ్జర్వర్లుగా స్టేట్ అసోసియేషన్ తరఫున వచ్చిన స్టేట్ వైస్‌ప్రెసిడెంట్ కె.రవికుమార్, స్టేట్ ఈసీ మెంబర్ పి.జయకృష్ణలు ప్రకటించారు. శ్రీకాకుళం యూఎల్‌బీ అసోసియేషన్‌ని జిల్లా అసోసియేషన్‌లో విలీనం చేస్తున్నట్లు హారిక ప్రసాద్ ప్రకటించారు. ఇదే అసోసియేషన్‌లో యూత్ వింగ్ ప్రెసిడెంట్‌గా వేదుల సంతోష్‌కుమార్‌ని, సెక్రటరీగా పూజారి బాలచందర్‌ని, వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్ని రాజేష్‌ని, జాయింట్ సెక్రటరీగా బలగ గిరిని అధ్యక్షులు ముని శ్రీనివాస్ ప్రకటించారు. లైసెన్స్‌డ్ ఇంజనీర్ల సమస్యలు పరిష్కారానికి అసోసియేషన్ తరఫున తమ శాయశక్తులా కృషి చేస్తామని అధ్యక్షులు ముని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు దుంగ సుధాకర్‌రావు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యదర్శి కె.వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ ఎంఎస్ విజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి పలువురు లైసెన్స్‌డ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



జేఆర్ పురం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన 2004 బ్యాచ్ కానిస్టేబుల్ నడికట్ల సతీష్ కుటుంబ సభ్యులకు 2004 బ్యాచ్ కానిస్టేబుళ్లు రూ.91వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈమేరకు విజయనగరంలో వారి నివాసానికి వెళ్లి నగదును అందజేశారు. సతీష్ మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. **- సత్యంన్యూస్, విజయనగరం**




# ఇప్పట్లో కార్పొరేషన్ ఎన్నికలు లేనట్లే!

మొదటిపేజీ తరువాయి

చేస్తూ ప్రభుత్వం ఒక జీవో తెచ్చింది. స్పెషలాఫీసర్ తీర్మానంతో ఆ పంచాయతీలు మున్సిపాలిటీలో విలీనం కావడానికి సమ్మతించినట్లు రాయించి 2019లో ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. ఒక ఆర్డినెన్స్ కాలపరిమితి ఆరు నెలలు మాత్రమే. 2020-21లో కరోనా ఎఫెక్ట్ వల్ల అసెంబ్లీ సమావేశం కాకపోయినా, ఈ ఆర్డినెన్స్‌ను చట్టంగా రూపొందించారు. అప్పటికే ఆర్డినెన్స్‌పై కోర్టుకెళ్లిన విలీన పంచాయతీల పెద్దలు ఆ తర్వాత చట్టాన్ని కూడా సవాల్ చేశారు. శాసనసభలో చట్టం చేసిన తర్వాత దానిపై కోర్టులు కల్పించుకోలేవని తేల్చేయడంతో విలీన పంచాయతీలతో కూడిన కార్పొరేషన్‌కు ఎన్నికలు జరుగుతాయని అంతా భావించారు. అయితే చట్టంలో చెయ్యి పెట్టలేమని చెప్పిన కోర్టే మళ్లీ ఫైనల్ జడ్జిమెంట్ వచ్చేవరకు ఎన్నికలు నిర్వహించకూడదంటూ 2022లో మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపైనా పలువురు అప్పీల్‌కు వెళ్లగా ప్రస్తుతం అది పెండింగులో ఉంది. ఈ పరిస్థితికి కారణం.. శ్రీకాకుళం మున్సిపాలిటీని కార్పొరేషన్ చేయాలన్న తొందరలో అప్పటి ప్రభుత్వాలు అనేక తప్పులు చేశాయి. 2011లో పంచాయతీలను విలీనం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై షోకాజ్ నోటీసు పంచాయతీలకు వస్తే దానిపై వ్యతిరేకత వ్యక్తమైంది. అయినా దాన్ని పట్టించుకోకుండా 2011 ఆగస్టు 18న జీవో జారీ చేసేశారు. 2012 జనవరిలో ఏడు పంచాయతీలను జిల్లాపరిషత్ నుంచి తప్పిస్తున్నట్లు ఒక జీవో, అదే సమయంలో కార్పొరేషన్‌లో కలుపుతూ మరో జీవో తీసుకువచ్చారు. వీటిపై ఒక్క పెద్దపాడు మినహా మిగిలిన ఆరు పంచాయతీల్లోనూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జనాభిప్రాయం సేకరించకుండానే అప్పటి మున్సిపల్ కమిషనర్ రామలింగేశ్వర్ తీర్మానాలు చేసి పంపించేశారని, పంచాయతీల్లో ఉండాల్సిన రికార్డులను కూడా మున్సిపల్ కార్యాలయానికి తీసుకుపోయారని పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమయ్యాయి. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదు.

### కేసుల విత్‌డ్రా సరే.. ఆ సంగతేంటి?

2009లో పెద్దపాడు పంచాయతీని కార్పొరేషన్‌లో విలీనం చేస్తామని నోటీసు ఇచ్చినప్పుడు అప్పటి సర్పంచ్ కలగ సుజాత సమ్మతించడంతో పెద్దపాడు మున్సిపాలిటీలో కలిసిపోయినట్టయింది. అందుకే ఈ పంచాయతీకి అప్పటి నుంచి ఎన్నికలు లేవు. ఇక మిగిలినవాటలో కొన్నింటికి 2006లో, మరికొన్నింటికి 2013లో ఎన్నికలు జరిగినా.. ఆ తర్వాత ఇంతవరకు పాలకవర్గాలు ఏర్పడలేదు. అయితే ఈ పంచాయతీలన్నీ ఇప్పుడు తెలుగుదేశం చేతుల్లోనే ఉన్నాయి. అంతేకాకుండా విలీనానికి వ్యతిరేకంగా కోర్టుకెళ్లిన నేతలంతా ఆ పార్టీవారే. అందువల్ల ఆ కేసులను వారితో విత్‌డ్రా చేయించి ఎన్నికలు నిర్వహిస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌లు అభయమిచ్చారు. కాకపోతే విలీన పంచాయతీలపై కోర్టులో ఉన్న కేసు విత్‌డ్రా చేసుకునే ముందు అసలు ఏడు పంచాయతీలతో కలిపి ఎన్నికలకు వెళ్తారా? లేక పాత 36 వార్డులతోనే ఎన్నికలు జరుపుతారా? అనేది తేలాల్సి ఉంది. ఆ ఏడు పంచాయతీలను కార్పొరేషన్ నుంచి వేరు చేస్తామని చెబితే ప్రస్తుం కార్పొరేషన్‌గా ఉన్న వ్యవస్థ మున్సిపాలిటీగా మళ్లీ మొదటికొస్తుంది. లేదంటే 36 వార్డులనే 50 డివిజన్లుగా మార్చి ఎన్నికలకు వెళ్లాల్సి ఉంటుంది. ఏది ఏమైనా విలీన పంచాయతీలను కార్పొరేషన్ చెర నుంచి విడిపిస్తే గానీ ఎన్నికలు జరిగే ప్రసక్తి లేదు. దీనిపై ఇప్పటికే చట్టం ఉన్నందున దాన్ని ఉపసంహరించుకోవాలంటే మళ్లీ కేబినెట్ ఆమోదం పొందడం, అసెంబ్లీలో తీర్మానించడం, గవర్నర్‌కు పంపడం వంటి ప్రక్రియలు చేపట్టాల్సి ఉంటుంది. ఇవన్నీ తేలేసరికి ప్రభుత్వం భావించినట్లే రెండేళ్ల సమయం పట్టినా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఒకవేళ ఆరు నెలల ముందుగా ఈ ప్రక్రియ ముగిసినా అక్కడికి దగ్గరలోనే మిగిలిన స్థానిక సంస్థలకు ఎన్నికలు ఉన్నందున మొత్తం ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికే చంద్రబాబు మొగ్గు చూపుతారు.

### మరికొన్ని చోట్లా ఇదే పరిస్థితి

శ్రీకాకుళం తరహాలోనే మరికొన్ని మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలు కూడా ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నాయి. కాకినాడ నగరపాలక సంస్థకు కొన్ని కారణాల వల్ల మిగతా మున్సిపల్ ఎన్నికలతో కాకుండా 2017లో ఎన్నికలు జరిగాయి. ఆ పాలకవర్గం గడువు 2022 వరకు ఉండటంతో 2021 స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగానూ ఈ కార్పొరేషన్‌కు ఎన్నికలు జరగలేదు. అలాగే 2022లో పదవీకాలం ముగిసినా ఇప్పటివరకు మళ్లీ ఎన్నికలు జరగలేదు. ఇక రాజమండ్రి నగరపాలక సంస్థ, రాజాం, ఆమదాలవలస మున్సిపాలిటీల్లోనూ విలీన వివాదాల వల్ల ఎన్నికలు జరగలేదు. శ్రీకాకుళం మాదిరిగానే ఇవన్నీ ఎన్నికల కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో వీటిని కాదని ఒక్క శ్రీకాకుళం నగరపాలకసంస్థకే ఎన్నికలు నిర్వహించే పరిస్థితి ఉండదన్నది సుస్పష్టం. ఈ నేపథ్యంలో రెండేళ్ల తర్వాత రాష్ట్రవ్యాప్త స్థానిక సంస్థల ఎన్నికలతోపాటే వీటికి ఎన్నికలు నిర్వహించే పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది.

### స్థానిక నేతల ఆరాటం

శ్రీకాకుళం మున్సిపాలిటీకి 2010 తర్వాత ఎన్నికలు జరగక, పాలకవర్గం లేకపోవడం వల్ల రెండు ప్రధాన పార్టీల క్యాడర్ ఎన్నికల కోసం ఆత్రంగా ఎదురుచూస్తోంది. ధర్మాన ప్రసాదరావు ఘోరంగా ఓడిపోవడానికి, గొండు శంకర్‌కు రికార్డు మెజార్టీ రావడానికి ఒక కారణం కార్పొరేషన్ ఎన్నికలు జరగకపోవడమే. 2010 తర్వాత రాజకీయ నిరుద్యోగులుగా మిగిలిపోయిన వార్డుస్థాయి నాయకులు ఈసారి వైకాపాకు సహకరించకపోవడం వల్లే ఇంత తేడా కనిపించింది. అలాగే తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఎన్నికలు జరిపిస్తామన్న హామీ ఉండటం వల్ల ఆ పార్టీ క్యాడర్ కసిగా పని చేసింది. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ కూడా ప్రస్తుతం నగరాభివృద్ధి మీద దృష్టి పెట్టి ఆ తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇప్పటికే కార్పొరేషన్ కావడం వల్ల పన్నులు విపరీతంగా పెరిగిపోయాయి. ఆ నిధులతో నగరానికి ఆనుకొని ఉన్న పంచాయతీలకు రోడ్లు, కాలువలు, నీరు వంటి సదుపాయాలు కల్పించారు. ఇప్పుడు కార్పొరేషన్‌లో లేకపోవడం వల్ల శివారు కాలనీల పరిస్థితి ఏమిటన్న ప్రశ్న తలెత్తకుండా పంచాయతీగా ఉంటే ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా రోడ్లు, కాలువలు నిర్మించడానికి అవసరమైన నిధులు మంజూరు చేయించుకోడానికి ఇప్పటికే కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు సంబంధిత మంత్రిత్వ శాఖకు లేఖ రాశారు.

# ఐఏఎస్, ఐపీఎస్‌లకూ నకిలీ మకిలి!

(మొదటిపేజీ తరువాయి)

సర్వీసును రద్దు చేయడంతోపాటు ఇకముందు ఎటువంటి పోటీ పరీక్షల్లోనూ పాల్గొనకుండా నిషేధం విధించింది. అయితే ఒక పూజా ఖేద్కరే కాదు..ఆమెలాగే ఇంకా చాలామంది నకిలీ సర్టిఫికెట్లతో అడ్డదారుల్లో సివిల్స్‌కు ఎంపికై ఐఏఎస్, ఐపీఎస్ హోదాలు వెలగబెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నారు. పూజా ఉదంతం తర్వాత ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. పూజా మాదిరిగా నకిలీ వైకల్య సర్టిఫికెట్లతోపాటు ఈబీసీలమంటూ ఆ కేటగిరీ సర్టిపికెట్లు సృష్టించి పలువురు అత్యున్నత పౌర సర్వీసుల్లో చేరిపోయారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాటికి సంబంధించి పలు ఆధారాలు కూడా మీడియా ద్వారా వెలుగు చూస్తున్నాయి. కానీ కేంద్రం గానీ, యూపీఎస్సీ గానీ వీటిపై స్పందించడంలేదు. తమపై ఆరోపణలు వచ్చిన కొందరు మాత్రం వాటికి వివరణలు ఇచ్చి సరిపుచ్చుకుంటున్నారు.

### తండ్రి ఐఎఎస్.. ఆమె ఈడబ్ల్యూఎస్!

ఢిల్లీలోని పితంపుర నివాసి అను బెనివాల్ 2022 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్ పరీక్షల్లో ఈడబ్ల్యూఎస్(ఆర్థికంగా వెనుకబడిన వర్గం) కేటగిరీలో ఆమె 217వ ర్యాంకు పొంది ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో శిక్షణ పొందుతున్న ఆమె ఫొటో ఒకటి గత కొన్ని రోజులుగా వైరల్ అవుతోంది. ఫొటోలో ఉన్న బోర్డుపై 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారుల పేర్లు కనిపిస్తున్నాయి. వాటిలో అను తండ్రి పేరు ఐపీఎస్ సంజయ్ బెనివాల్ అని ఉండటం ఆరోపణలకు ఆస్కారమిచ్చింది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అనేది దేశంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకే వర్తిస్తుంది. కానీ రిటైర్డ్ ఐపీఎస్ కుమార్తె అయిన అను ఆర్థికంగా వెనుకబడి ఉండే అవకాశమే లేదని, అలాంటప్పుడు ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో ఎలా ఎంపికయ్యారన్న ప్రశ్నలు ఎదరువుతున్నాయి. దీంతో రాజస్థాన్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన బెనివాల్ తన తండ్రి కాదని అను వివరణ ఇచ్చారు. సంజయ్ బెనివాల్ పితాంపుర నుంచి ఐఎఎస్ సాధించిన మొదటి వ్యక్తి అయినందున తాను అతన్ని స్ఫూర్తిగా తీసుకున్నాననే తప్ప అతను తన తండ్రి కాదన్నది అను వివరణ. వాస్తవానికి తన తన చాలా నేళ్ల క్రితం ఓ ఫ్యాక్టరీని స్థాపించినా అనారోగ్యం వల్ల దాన్ని నడపలేకపోయారని, మేనమామ తమను పెంచాడని క్లారిటీ ఇస్తూనే తన ఎక్స్ ఖాతాలో తల్లిదండ్రులతో ఉన్న ఫొటోను పోస్ట్ చేశారు. అయినా ఆ ఆరోపణలు, వివరణలు నిర్ధారణ కాలేదు.

### వికలాంగుడు ట్రెకింగ్ చేయగలడా?

2019 యూపీఎస్సీ సివిల్స్ పరీక్షల్లో ప్రఫుల్ల దేశాయ్ అనే అభ్యర్థి 532వ ర్యాంక్ సాధించినట్లు ప్రకటించారు. గతంలో ఈయన తెలంగాణలోని కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేశారు. ఆర్థోపెడికల్లీ హ్యాండీక్యాప్ట్ కోటాలో ఆయన ఐఏఎస్‌కు ఎంపికైనట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే దేశాయ్ బయోడేటాకు సంబంధించిన కొన్ని ఫొటోలు వైరల్ అవుతున్నాయి. అతను ట్రెక్కింగ్ చేస్తున్నట్లు ఆ ఫొటోల్లో కనిపించడం అనేక అనుమానాలకు దారితీసింది. దీంతో ప్రఫుల్ల ఎంపిక ప్రక్రియపై ప్రశ్నలు మొదలయ్యాయి. ఆర్థోపెడికల్ వైకల్యం ఉన్న వ్యక్తి పర్వతాన్ని ఎలా అధిరోహిస్తున్నారని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే తనకు వైకల్యం ఉండటం వాస్తవమని, చిన్నతనంలో తన ఎడమ కాలు పోలియో వల్ల చచ్చుబడిపోయిందని ఆయన వివరణ ఇచ్చారు. అంతమాత్రాన తాను ట్రెక్కింగ్, సైక్లింగ్ వంటి చేయలేనని, చేయకూడదని చెప్పడం సమంజసం కాదని ఆయన వాదిస్తున్నారు. ఎంపికకు ముందు ఢిల్లీలోని ఎయిమ్స్ మెడికల్ బోర్డు వద్ద కూడా వైద్యపరీక్షలు చేయించుకోగా మొదట వారు వైకల్య సర్టిఫికెట్‌ను ఆమోదించలేదు. అయితే మరోమారు పరీక్షలు చేయించుకోగా 45 శాతం వైకల్యం ఉన్నట్లు డాక్టర్లు నిర్ధారించారని ఆయన వెల్లడించారు.

### దృష్టిలోపం ఉన్నా డ్రైవింగ్

నితికా ఖండేల్వాల్ 2015 సివిల్స్‌లో 857 ర్యాంకుతో ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. దృష్టిలోపం సర్టిఫికెట్‌తో ఆమె ఈ హోదా సాధించారు. ప్రస్తుతం హిమాచల్‌ప్రదేశ్‌లో పనిచేస్తున్నారు. ఆమె సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. నితికా స్క్రీన్‌పై చూస్తూ డ్రైవింగ్ చేస్తున్నట్లు అందులో ఉంది. తనకు దృష్టిలోపం ఉందంటున్న ఆమె కనీసం కళ్లద్దాలు కూడా లేకుండా డ్రైవింగ్ ఎలా చేస్తున్నారన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. దీనికి ఆమె సమాధానం చెబుతూ ఆ వీడియో ఆరేళ్ల క్రితం నాటిదని అంటున్నారు. ఆర్టీవో కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్‌ల జారీలో అక్రమాలు జరుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదులపై విచారణలో భాగంగా ఆర్టీవో కార్యాలయాన్ని తనఖీ చేశాను. ఈ క్రమంలోనే తాను డ్రైవర్ సీట్లో కూర్చొని టెస్ట్ చేశానే తప్ప డ్రైవింగ్ చేయలేదన్నారు. సాధారణంగా ఎవరైనా ఏదైనా చూడలేకపోతే దృష్టి లోపం ఉన్నట్లు భావిస్తారు. నా రెటీనాలో సమస్య ఉంది. కానీ నేను ఎంతవరకు చూడగలనో నాకే తెలుసు.. చూసేవన్నీ నిజాలు కావన్నది గుర్తించాలని నికితా అంటున్నారు.

ఇవి కొన్ని ఉదాహరణలు కాగా.. ఇంకా అనేక మంది ఫేక్ సర్టిఫికేట్లతో ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగాలు సంపాదించారని ఆరోపణలు వస్తున్నాయి. ఈడబ్ల్యూఎస్, ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ కోటాలను దుర్వినియోగం చేస్తూ ఉద్యోగాల్లో చేరిపోతున్నారంటూ వారికి సంబంధించిన వీడియోలను పలువురు సోషల్ మీడియాలో పెడుతున్నారు. ఇందుకు సంబంధించి భారీగా సెటైర్లు, మీమ్స్ కూడా హల్‌చల్ చేస్తున్నాయి. వీటివల్ల యూపీఎస్సీ ప్రతిష్ట మసక బారుతోందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటువంటి వారివల్ల ప్రతిభావంతులైన చాలామంది అవకాశాలు కోల్పోతున్నారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఆరోపణల నేపథ్యంలో యూపీఎస్సీ డాక్టర్ మనోజ్ సోనీ రాజీనామా చేశారు. ఆమె స్థానంలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పని చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ప్రీతి సుదాన్ కొత్త ఛైర్మన్‌గా నియమితులయ్యారు. బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆమె అయినా ఇటువంటి ఆరోపణలపై విచారణ జరిపించి యూపీఎస్‌సీ ప్రతిష్టను కాపాడాల్సిన అవసరముంది.

## తహసిల్దార్‌ను కలిసిన ఎండీయూ నాయకులు



(సత్యంన్యూస్, బూర్జ)

ఎండీయూ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ ఎండీయూ సంఘ నాయకులు తహసీల్దార్ జామీ ఈశ్వరమ్మను గురువారం కలిశారు. శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు, బూర్జ మండల ప్రెసిడెంట్ హేమసుందర్ ఆధ్వర్యంలో తహసీల్దార్‌ను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. దీనిపై తహసీల్దార్ స్పందిస్తూ ఆపరేటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. తహసీల్దార్‌ను కలిసినవారిలో పొన్నాడ రాము, కాయల రాంబాబు, ఎస్.జనార్ధన్, గేదెల రాజేష్, ఎస్.రంగారావు తదితరులు ఉన్నారు.

## ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి



(సత్యంన్యూస్, నరసన్నపేట)

ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా కార్యక్రమం చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు కోరారు. అలాగే ప్రతీ మండలంలో జాతీయ జెండాతో బైక్‌ర్యాలీ తీయాలన్నారు. గురువారం పోలాకి మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం స్థానికంగా ఏర్పాటుచేసిన అమ్మకోసం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కృష్ణారావు, మండల కార్యవర్గ సభ్యులు, అసెంబ్లీ కో-కన్వీనర్ కె.రామారావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు సీపాన కృష్ణమూర్తి, కిసాన్‌మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కిల్లి లక్ష్మణరావు, సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ యవ్వారి అప్పన్న, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చింతాడ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఈయూ కార్యాలయం ప్రారంభం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)



ఆర్టీసీ రెండో డిపో ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే గొండు శంకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో వర్షం నీరు నిల్వ లేకుండా ఉండేందుకు మున్సిపల్ అధికారులతో మాట్లాడి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల ఆర్టీసీ సంస్థ నష్టాల్లో కూరుకుపోయిందని, కనీసం ఒక్క కొత్త బస్సు కూడా కొనుగోలు చేయలేకపోయిందని ఆరోపించారు. ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులతో ఫ్రెండ్లీగా మెలగాలని, ఆర్టీసీ సంస్థ పట్ల ప్రయాణికులు ఆకర్షితులయ్యేలా విధులు నిర్వహించాలన్నారు. ఈయూ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అన్ని ఆర్టీసీ కాంప్లెక్స్‌లు నూతన హంగులతో ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. కార్మికుల సమస్యలపై రవాణా శాఖ మంత్రిని కలిశామని, ఈ నెల 12న ముఖ్యమంత్రిని కలిసి ఉద్యోగులు, కార్మికులకు గతంలో పెండింగ్ ఉన్న డిమాండ్ల సాధనపై చర్చిస్తామన్నారు. ఆటోలు, కార్లు కాంప్లెక్స్‌కు రెండు కిలోమీటర్లు దూరంలో ఉండేలా చూడాలని, అలాగైతే ఆర్టీసీ సంస్థకు ప్రయాణికులు ఆకర్షితులవుతారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం విజయ్ కుమార్, డీఎం శర్మ, రాష్ట్ర కార్యదర్శి పి.నానాజీ, జోనల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుభాకర్, డీకే మూర్తి, రీజనల్ అధ్యక్ష కార్యదర్శులు త్రినాధ, దశరథ, విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు ఎస్.అప్పారావు, ఎస్.ఎస్.ఆర్.శర్మ పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఈ నెల 9న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 33 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా కింతలి, తాడివలస విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు. కింతలి, కనిమెట్ట, తోలాపి, ధర్మపురం, దళ్లవలస, పిల్లలవలస, పెనుబర్తి, అచ్చిపోలవలస, మొదలవలస, బొడ్డేపల్లి, తాడివలస, గోరింట, లైదాం, తుంగపేట, గోకర్నపల్లి పంచాయతీలలో అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.